RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 06 శనివారం సంపుటి : 28 సంచిక : 162



2 లో

## విజయవాడ ఔటర్ రింగ్ రోడ్డుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

# టీడీపీ సెంట్రల్ ఆఫీస్ పై దాడి కేసులో దూకుడు పెంచిన పోలీసులు

**- దాడిలో తాడేపల్లి కి చెందిన 7 మంది మాజీ ఎమ్మెల్యే ఆర్కే అనుచరులు పాల్గొన్నట్లు నిర్ధారణ**



అగ్ని న్యూస్,విజయవాడ: టీడీపీ సెంట్రల్ ఆఫీస్ పై దాడి కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ దాడిలో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆర్కే అనుచరులు పాల్గొన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల గుర్తింపు చేపట్టారు. 150 మందిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. గుణదల, రాణిగారి తోట,

2 లో

# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై బూతులతో రెచ్చిపోయిన టీడీపీ నేత



అగ్ని న్యూస్,నంద్యాల : జిల్లాలోని కోర్నపల్లె గ్రామంలో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది, స్కూల్లో రేషన్ బియ్యం బస్తాలు దించొద్దని చెప్పిన టీచర్‌పై టీడీపీ నేత, డీలర్ విజయ్ భాస్కర్ బూతు లతో రెచ్చిపోయాడు. ఎవడు ఎంఈఓ.. లోఫర్ నా కొడకా.. మాకు 164 సీట్లు వచ్చాయి. మర్యాద నేర్చుకో నువ్వు. స్టోర్ బియ్యం బడిలో దించుతాం. ఇక్కడ ఉండకపోతే వెళ్లిపో అంటూ టీడీపీ నేత, డీలర్ విజయ్ భాస్కర్ బూతులతో టీచర్‌పై రెచ్చిపోయాడు. జగన్ ప్రభుత్వం పై ఉపాధ్యాయులు కక్షగట్టి ఓడించి, టీడీపీ కి అవకాశం ఇస్తే..ఈ నాయకులు ఇంకా ఘోరంగా మాట్లాడుతున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నిలిచి ఉన్న లారీలో మంటలు




అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల: మండల కేంద్రం దోర్నాల లోని భారత్ పెట్రోల్ పంప్ సమీపంలో పార్కింగ్ చేసి ఉంచిన లారీలో అకస్మాత్తుగా మంటలు చెల రేగటంతో లారీ పాక్షికంగా దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. చుట్టు ప్రక్కల వారు ఈవిషయాన్ని గమనించి వెంటనే స్థానిక అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలను ఆర్పివేశారు. అప్పటికే లారీ ఇంజన్ భాగం

2 లో

# విజయవాడ నుండి కర్నూలు కు త్వరలోనే విమాన సర్వీసులు



### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

అగ్ని న్యూస్,విజయవాడ: విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభిస్తామని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును మంత్రి టి.జి భరత్ కలిశారు. విజయవాడ నుండి కర్నూలు ఎయిర్ పోర్టుకు విమాన సౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రాత్రి సమయంలో ఫ్లైట్ ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ చెప్పారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని,ఏడాదిలోపు రాత్రి సమయాల్లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తిచేయిస్తానని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఈ మేరకు పనులు ప్రారంభించాలని వెంటనే సంబంధిత అధికారులకు

2 లో

## విజయవాడ ఔటర్ రింగ్ రోడ్డుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,విజయవాడ: ఈస్ట్రన్ బైపాస్ రోడ్డుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నుంచి అనుమతి లభించింది. చంద్రబాబు నిర్వహించిన భేటీలో అనుమతి ఇచ్చినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని చెప్పారు. రాజధాని ఔటర్ రింగ్ రోడ్డుకు కూడా నితిన్ గడ్కరీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు వరకు ఫ్లైఓవర్‌కు అనుమతి లభించినట్లు తెలిపారు.

## టీడీపీ సెంట్రల్ ఆఫీస్ పై దాడి కేసులో దూకుడు పెంచిన పోలీసులు

**మొదటి పేజీ తరువాయి**

కృష్ణలంక, తాడేపల్లి, గుంటూరుకు, చెందిన వారే ఎక్కువ మంది ఈ ఘటనలో పాల్గొన్నట్లు గుర్తించామని వారు తెలిపారు.దాడిలో పాల్గొన్న నిందితుల కదలికలపై దృష్టి పెట్టామని స్పష్టం చేశారు.వైసీపీ నాయకులు అవినాష్, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్కే ఆద్వర్యంలో టీడీపీ సెంట్రల్ ఆఫీస్ పై దాడి జరిగినట్లు అరోపణలు వచ్చిన విషయం తెలిసిందే.

## విజయవాడ నుండి కర్నూలు కు త్వరలోనే విమాన సర్వీసులు

**మొదటి పేజీ తరువాయి**

ఆదేశాలు జారీ చేశారన్నారు. కర్నూలుకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు పారిశ్రామికవేత్తలు రాకపోకలు సాగించేందుకు సౌకర్యంగా ఉంటుందని టి.జి భరత్ పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తే ఇండస్ట్రియల్ జోన్లో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతారన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు టి.జి భరత్ తెలిపారు.

## నిలిచి ఉన్న లారీలో మంటలు

**మొదటి పేజీ తరువాయి**

అగ్నికి ఆహుతి అయి చాలా వరకు కాలిపోవడం జరిగిందని లారీ యజమాని షేక్ సిలార్ సాహెబ్ తెలిపారు. యజమాని సిలార్ సాహెబ్ మాట్లాడుతూ కొన్ని చిన్న చిన్న మైనర్ రిపేర్లు ఉండటం వలన వాటిని సరి చేయించుకొని లారీని పార్కింగ్ చేయడం జరిగిందని, ఎవరు లేని సమయంలో మంటలు ఎగసి పడి సుమారు రెండు లక్షల మేర నష్టం వాటిల్లిందని వాపోయారు.

## నామినేటెడ్ పోస్టుల కేటాయింపుపై టీడీపీ కసరత్తు




అగ్ని న్యూస్,విజయవాడ : పార్టీ విజయం కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పదవుల కేటాయింపుపై తెలుగుదేశంపార్టీ కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ ఒత్తిళ్లను తట్టుకుని ఏ సెగ్మెంట్లో ఎవరు ఎలా పనిచేశారు. దాడులకు గురైన వారెవరు? అనే వివరాలను సేకరించాలని నిర్ణయించింది. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ శాఖలు, కార్పొరేషన్లలో ఉన్న నామినేటెడ్ పోస్టుల వివరాలను ఈ నెల 8 లోపు పంపాలని జీఏడీ ఆదేశించింది.



# నామినేటెడ్ పదవుల కోసం

## ఆశావహనేతల ఎదురు చూపులు.....!

అగ్ని న్యూస్,అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం - జనసేన - భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ గెలుపు కూడా ఎలా ఉందంటే... ప్రతిపక్ష వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా రాలేదు. చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో 24 మందికి మంత్రి పదవులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం కొత్త మంత్రులతో కళకళలాడుతోంది. శాఖల కేటాయింపు పూర్తి కావడంతో.. మంత్రులంతా తమకు కేటాయించిన ఛాంబర్‌లలో మార్పులు చేర్పులు చేసుకుని పదవి బాధ్యతలు చేపట్టారు. అయితే ఇప్పుడు అందరి చూపు నామినేటెడ్ పదవుల మీదే ఉంది. వాస్తవానికి పొత్తుల కారణంగా చాలా మంది సీనియర్ నేతలకు ఈ ఎన్నికల్లో టికెట్లు రాలేదు. అలాగే పార్టీలో తొలి నుంచి కొనసాగుతున్న నేతలు కూడా పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో మైలవరం, పిఠాపురం, పాతపట్నం, శ్రీకాకుళం, తిరుపతి నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు దేవినేని ఉమా, వర్మ, కలమట వెంకటరమణ, గుండ లక్ష్మీదేవి, సుగుణమ్మలకు టికెట్ దక్కలేదు. వీరిలో వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చంద్రబాబు బహిరంగంగానే హామీ ఇచ్చారు. మిగిలిన నలుగురికి మాత్రం సముచిత స్థానం ఇస్తామన్నారు చంద్రబాబు. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ప్రస్తుతం ఉప ఎన్నికలు జరగనున్నాయి. సి.రామచంద్రయ్యతో పాటు మహ్మద్ ఇక్బాల్ పై అనర్హత వేటు పడటంతో ఆ స్థానాలకు ఎన్నిక జరగనుంది. ఎమ్మెల్యే కోటా ఎన్నికలకావడంతో ఈ రెండు స్థానాల్లో ఒకటి టీడీపీ తరఫున సీ.రామచంద్రయ్యకు కేటాయించారు. మరోటి పవన్ విజ్ఞప్తి మేరకు జనసేనకు కేటాయించారు. జూలై 12న జరిగే ఎన్నికల్లో ఈ ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఇక నామినేటెడ్ పదవుల కోసం ఆశావహుల జాబితా భారీగానే ఉంది. ఏపీ మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కోసం పార్టీ డ్వాక్రా, అంగన్వాడీ సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత పేరు బలంగా వినిపిస్తోంది. అయితే ఇదే పదవి కోసం ఇటీవల పార్టీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త వీ.ఆర్.లక్ష్మీ శ్యామల కూడా పోటీ పడుతున్నట్లు సమాచారం. అయితే సరిగ్గా ఎన్నికల ముందు వీ.ఆర్.లక్ష్మీ శ్యామలను పార్టీ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియమించారు. కాబట్టి ఆచంట సునీతకు లైన్ క్లియర్ అయినట్లే అంటున్నారు పార్టీ నేతలు. ఇక అత్యంత ప్రతిష్ఠాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ పదవితో పాటు సభ్యులుగా అవకాశం కోసం కూడా చాలా మంది నేతలు ప్రయత్నం చేస్తున్నారు. బోర్డు ఛైర్మన్ గా గతంలో పని చేసిన పుట్టా సుధాకర్ యాదవ్ ప్రస్తుతం మైదుకూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాబట్టి ఆ పదవి ఎవరికి ఇస్తారనే విషయం పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తారా... లేక సభ్యత్వంతో సరిపెడతారో చూడాల్సి ఉంది. ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, ఆర్టీసీ ఛైర్మన్, పర్యాటక శాఖ, విత్తనాభివృద్ధి... ఇలా కీలక పదవులు భర్తీ చేయాల్సి ఉంది. వీటితో పాటు పార్టీలో పదవుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఎమ్మెల్యే అయ్యారు. బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్రకు మంత్రి పదవి ఇచ్చారు. తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనితకు హెూమ్ మంత్రి పదవి వచ్చింది. ఇలాంటి కీలకమైన పదవుల కోసం కూడా నేతలు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులని ఇప్పటికే జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ తెగేసి చెప్పారు. పదవుల కేటాయింపు బాధ్యత మొత్తం లోకేష్ చూస్తున్నట్లు తెలుస్తోంది దీంతో లోకేష్ నుంచి పిలుపు ఎప్పుడు వస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.

# ఆన్లైన్ లో సదరం స్లాట్ బుక్ చేసుకోండి

**- ఎంపీడీవో తోట చందన**



అగ్ని న్యూస్,మార్కాపురం: అంగవైకల్యం ధ్రువీకరణ పత్రాల కోసం సదరం ఆన్లైన్ స్లాట్ బుక్ చేసుకోవాలని మార్కాపురం ఎంపీడీవో తోట చందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు ప్రభుత్వం స్లాట్లు విడుదల చేసిందన్నారు.వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందాల్సిన అభ్యర్థులు గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# శ్రీశైలంలో రోడ్డు విస్తరణ చేస్తుండగా అద్భుతం..!

## - తవ్వకాల్లో బయటపడ్డ పురాతన శివ లింగం, శిలాశాసనం

అగ్ని న్యూస్,శ్రీశైలం: శ్రీశైలం దేవస్థానం పరిధిలోని యాంఫి థియేటర్ సమీపంలో పురాతన శివలింగం బయటపడింది. యాంఫి థియేటర్ సమీపంలో దేవస్థానం నూతనంగా సీసీ రోడ్డు, సపోర్ట్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో నేజేసీబీ సాయంతో తవ్వకాలు జరుపుతుండగా, శివలింగం బయటపడింది. పరిసరాలను చదును చేస్తుండగా పురాతన ఓ శివలింగం వెలుగులోకి వచ్చింది.శివలింగంతో పాటు అదే రాయిపై నందీశ్వరుడి విగ్రహం బయటపడింది. శివలింగం పక్కనే తెలియని లిపితో రాసి ఉన్న శాసనం గుర్తులు కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.యాంఫి థియేటర్ నిర్మాణంలో భాగంగా సీసీ రోడ్డు, సపోర్ట్ వాల్ పనులు చేస్తుండగా శివలింగం కంట పడటంతో దేవస్థానం అధికారులకు సమాచారం ఇచ్చారు సిబ్బంది. బయటపడిన పురాతన శివలింగాన్ని దేవస్థానం అధికారులు పరిశీలించారు. శివలింగం పక్కనే ఉన్న శాసన లిపిని ఫోటోలు తీసి మైసూర్ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు దేవస్థానం అధికారులు పంపించారు. బయట పడిన పురాతన శివలింగం వద్ద ఉన్న శాసన లిపి 14,15 వ శతాబ్దానికి చెందిన తెలుగు లిపిగా గుర్తించారు.శిలాశాసనం పరిశీలించిన ఆర్కియాలజీ నిపుణులు దానిపై రాసి ఉన్న లిపిని విశ్లేషించారు. బ్రహ్మపురికి చెందిన సిద్ధదేవుని శిష్యుడైన నింద్రకు చెందినకంపిలయ్య శివలింగాన్ని ప్రతిష్టించినట్లు పేర్కొన్నారు. చక్ర గుండం వద్ద సారంగధార మఠం రుద్రాక్ష మఠం మధ్యలో శివలింగాన్ని నందీశ్వరుడిని ప్రతిష్టించినట్లు లిపిలో నమోదు చేసి ఉంది. ఈ మేరకు మైసూరుకు చెందిన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం ద్వారా లిపిలో ఉన్న సమాచారం గుర్తించారు. అయితే ఇదే ప్రాంతంలో గతంలో చతుర్ముఖ లింగం కూడా బయటపడింది. అలాగే గతంలో క్షేత్రంలోని పంచమఠాల పునర్నిర్మాణ సమయంలో కూడా పలు తామ్ర శాసనాలు బంగారు, వెండి నాణేలు కూడా బయటపడ్డాయి. ఇప్పుడు అదే రీతిలో పురాతన శివలింగం బయటపడటం గొప్ప విశేషంగా భక్తులు దేవస్థానం అధికారులుభావిస్తున్నారు.

# ప్రజలను దోపిడీ చేస్తున్న నగర పంచాయితీ, సచివాలయ ఉద్యోగులు




అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయితీ, సచివాలయ ఉద్యోగులు ప్రజలను దోపిడీ చేస్తున్నారు.నగర పంచాయతీలోని పలు సచివాలయాల్లో ప్రజలు ఇంటి పన్ను యజమాని పేరు మార్పు, నూతన ఇంటి పన్ను వేసేందుకు తదితర దరఖాస్తులు అందజేస్తున్నప్పటికీ వెంటనే దరఖాస్తు ఆన్ లైన్ చేయకుండా మాముళ్ల కోసం కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. దరఖాస్తుదారులు సచివాలయ సిబ్బంది అడిగినన్ని ముడుపులు అందజేసినా పనులు చేయకుండా తిప్పుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఇంటి పన్ను మినహాయింపుకు నగర పంచాయతీ రెవిన్యూ ఉద్యోగి రూ. 8వేల నగదు వసూలు చేశారని, నగర పంచాయతీ కార్యాలయంలో అర్హత లేని వ్యక్తి పలు సీట్లు కేటాయించి అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గిద్దలూరు నగర పంచాయతీలో ఓ ఒప్పంద ఉద్యోగి 5దుకాణాల దొంగ రసీదు పుస్తకాలు పెట్టుకొని 9యాక్టు బిల్లులతో దోచుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

# మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల మండల సమావేశం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ కే సమీరా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య, సిఐటియు మండల కార్యదర్శి బి నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ ముళ్లపాడు గ్రామంలోని డీఎన్ టి స్కూలు ఎన్రోల్మెంట్ లేకపోవడంతో ఆ స్కూల్ ను రద్దు చేయడం జరిగిందని అందులో పని చేసే ఉపాధ్యాయులను ఇతర స్కూళ్లకు బదిలీ చేయడం జరిగిందని కానీ అదే స్కూల్లో పనిచేస్తున్న స్కూల్ పారిశుద్ధ్య కార్మికురాలు ,మధ్యాహ్నం భోజనం పథకం కార్మికురాలను ముళ్లపాడు లోని హైస్కూల్లో ప్రత్యామ్నాయంగా చేర్చాలని అన్నారు. ఈనెల 10వ తేదీన దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా డిమాండ్స్ డే జరుగుతుందని ఈ ఆల్ ఇండియా డిమాండ్స్ లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.సమావేశంలో స్కూల్ శానిటైజర్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుష్ప ,ఎస్.కె జహీరా, వై రాధా తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కిట్స్ పంపిణి చేసిన బోనేని వేంకటేశ్వర్లు యాదవ్



అగ్ని న్యూస్,కోమరోలు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిచెర్ల మోటు కోమరోలు మండలంలో శుక్రవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు విద్యా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా గా పాఠశాలకు తరగతి గదులు కొరతయుందని ప్రదానోపాధ్యాయులు తెలుపగా ఎంఎల్ఏ చేత మంజూరు చేపించేలా ప్రయత్నిస్తానని వెంకటేశ్వర్లు యాదవ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

### శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో వారం రోజుల పాటు

# ఆధ్యాత్మిక ఉపన్యాసం



అగ్ని న్యూస్,మార్కాపురం:గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా మార్కాపురం నెహ్రూ బజార్ నందు శ్రీ షిర్డీ సాయిబాబా గుడిలో జూలై 4 వ తేదీ గురువారం నుండి వారం రోజులు ప్రముఖులచే ఆధ్యాత్మిక ఉపన్యాసంలో భాగముగా గురువారం పూడి వెంకట శివ సాయి రామ్ గుంటూరు వారిచే సాయినాదుడు సర్వాంతర్యామిఅనే అంశం పై ఆధ్యాత్మిక ఉపన్యాసం నిర్వహించారు. బాబా మార్గం ఆత్మ జ్ఞాన మార్గం అని భగవంతుడు సర్వజీవులలో ఉన్నాడనీ ,సర్వాంతర్యామి సకల ప్రాణులలోభగవంతుని చూడడమే నిజమైన జ్ఞానమని అందరినీ ప్రేమించడమే సాయి తత్వం అని అందుకని మనం ఏ జీవికి ఆహారం పెట్టిన భగవంతునికి ఆహారం పెట్టినట్లేనని సర్వమానవ సౌభ్రాతృత్వమే నిజమైన సాయి తత్వమని తెలిపినారు.శనివారం ఎల్. వి. సుబ్రహ్మన్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.బి. గుంటూరు వారి చే ఆధ్యాత్మిక ఉపన్యాసం ఉంటుందని మందిర కోశాధికారి పి. యెల్. యన్.వి. నాగరాజు తెలిపినారు. అధ్యక్షులు పేరం సత్యనారాయణ, రామడుగు నాగగోపి ,గోపిసెట్టి కొండయ్య,కృష్ణ మోహన్ ,కరీం, వేంకటేశ్వర రెడ్డి, రమణ రెడ్డి, మధు, సాయి బాబా కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమము నిర్వహించారు.

# మార్కండేశ్వరునికి అన్నాభిషేకం





అగ్ని న్యూస్, మార్కాపురం:ఆరుద్ర నక్షత్రం శివుని జన్మ నక్షత్రం. శుక్రవారం అమావాస్య అయినందున మార్కాపురం శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ సాయంత్రం ప్రదోషకాలంలో మార్కండేశ్వర స్వామి వారికి 15 కేజీల అన్నముతో ఏకాదశ రుద్రాభిషేకము అన్నాభిషేకము నిర్వహించారు. ప్రసాద దాతలుగా హైదరాబాదు వాస్తవ్యులు గోపాలకృష్ణ శకుంతల, మార్కాపురం వాస్తవ్యులు వడ్లమాని శ్రీనివాసు దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు.

# పారామెడికల్ విద్యార్థినికి ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం వాసవి విజన్ క్లబ్, వినోద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పారామెడికల్ విద్యార్థినికి శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. వినోద్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆరవీటి విష్ణు చైతన్య డాక్టర్ గోల్ల వింద్యా వైష్ణవి, వాసవి విజన్ క్లబ్ ల ఆర్థిక సహకారముతో గోల్ల వాసుదేవరావు వరలక్ష్మి ప్రమేయముతో గుంటూరు మా బ్రైట్ ఇన్స్టిట్యూట్ లో పారామెడికల్ కోర్సు చదువుచున్న బోడపాడు విద్యార్థిని పోసాని నాగేశ్వరికి కాలేజీ హాస్టల్ ఫీజు కొరకు10,000 పదివేల రూపాయలు అందజేశారు. విష్ణు చైతన్య దంపతులను శాలువాలతో సత్కరించి, పూలమాలలు, మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, ఐ.ఇ.సి ఆఫీసర్ గోల్ల వరలక్ష్మి, రీజినల్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

అగ్ని న్యూస్,అమరావతి: వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ను శుక్రవారం గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావులు మర్యాద పూర్వకంగా కలిశారు.

# అమ్మో దుర్వాసన



అగ్ని న్యూస్, కొమరోలు : 30 నెలలుగా జీతాలు లేక పారిశుద్ధ్య కార్మికులు మండల కేంద్రంలోని సచివాలయం ముందు ధర్నా చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులు జీతాలు వచ్చేదాకా విధుల్లోకి రాకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే దుర్గంధం వెదజల్లుతుంది. ప్రధాన రహదారిపై చెత్త కుప్పలు ఏర్పడ్డాయి రోడ్లన్నీ దుమ్ముతో వాహన చోదకులకు ఇబ్బందులుగా మారాయి. రహదారిపై ముక్కు మూసుకొని వెళ్ళవలసిందే. ఇప్పటికైనా సర్పంచ్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు మంజూరు చేసి స్వచ్ఛ కొమరోలు గా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గుంటూరు రేంజ్ ఐజీ ని కలిసిన ఎమ్మెల్యే లు దామచర్ల,ముత్తుముల



అగ్ని న్యూస్, గిద్దలూరు: గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాటి ని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్, ఒంగోలు పార్లమెంట్ జనసేన అధ్యక్షులు రియాజ్ తో పాటు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా వారికి పూలమొక్కను అందచేసి, శాలువా వేసి సన్మానించారు.

# అక్రమ బియ్యం పట్టివేత



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం మండలం అయ్యంబొట్లపల్లి శివారు పొలాల్లో అక్రమ బియ్యం ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఓ రేకుల షెడ్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 120 క్వింటాల బియ్యంఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో కలిసి ఆర్ఐ భాస్కర్ స్వాధీనం చేసుకున్నారు.

# బయలు వీరభద్ర స్వామికి విశేష పూజలు





అగ్ని న్యూస్ శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో కొలువైన క్షేత్రపాలకుడు బయలు వీరభద్ర స్వామికి శుక్రవారం విశేష పూజలు జరిగాయి. అమావాస్యను పురస్కరించుకొని సాయంత్రం బయలువీరభద్ర స్వామికి దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు, ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, పుష్పార్చనలు నిర్వహించారు. స్వామి వారికి విశేష అలంకారం నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. 18 మంది భక్తులు పరోక్షంగా బయలు వీరభద్ర స్వామికి తమ గోత్రనామాలతో పూజలు నిర్వహించుకున్నారు.




V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

... Enter to Learn – Leave to Serve ...

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**




Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN 2024-2025**

**INTERMEDIATE**

| | |
|---|---|
| M.P.C | C.E.C |
| Bi.P.C | H.E.C |
| M.E.C | M.L.T |

**DEGREE COURSES**

| | |
|---|---|
| B.Sc | B.C.A |
| B.Com | B.A |

**PG COURSES**

M.Sc
M.Com



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)